## 108. సలామును వ్యాపింపజేయడం

224. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు : మీరు మూమిన్ కానంత వరకు స్వర్గంలో ప్రవేశించలేరు. మీరు పరస్పరం

ప్రేమాభినామాలతో మెలగనంతవరకు మోమిన్లు కాలేరు. మీరు పరస్పరం ప్రేమాభావంతో మసలుకునే ఓ ఉపాయం తెలుపమంటారా? మీ మధ్య సలామ్‌ను వస్తృతం చేసుకోండి.[1] (ముస్లిం)

225. మూడు గుణాలు ఎవరైతే కలిగి ఉంటారో వారు పూర్తి విశ్వాసం కలిగి ఉంటారు. తనకుతాను న్యాయం చేసుకోవటం, సలాంను ప్రజలలో విస్తృతం చేయటం, బీదరికంలో కూడా (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టడం.[2] (బుఖారీ)

226. హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ (స) గారిని ఇస్లామ్‌లో ఏ ఏ కార్యాలు అన్నింటికంటే ఉత్తమమైనవని ప్రశ్నించాడు? ప్రవక్త (స) దానికి బదులిస్తూ. భోజనం పెట్టటం, పరిచయమున్నా లేకపోయినా (అందరికీ సలామ్ చేయటం" అని సెలవిచ్చారు[3] (బుఖారీ, ముస్లిం).

---

1. ముస్లిం 1/74 మరియు ఇతరులు.

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/82 అమ్మార్ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించారు.

3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/55 మరియు ముస్లిం 1/65.